ఆశాజనకంగా కంది

- పత్తి, సోయాలో అంతర పంటగా సాగు
- ప్రస్తుతం పూతకాత దశలో..
- దిగుబడిపైనే రైతుల ఆశలు

మండలంలో పంట సాగు విస్తీర్ణం	
పంట	విస్తీర్ణం ఎకరాల్లో..
పత్తి	28,900
కంది	4,020
సోయా	10,500
ఇతరత్ర	1,000


బురాన్‌పూర్‌లో పత్తిలో సాగుచేస్తున్న కంది

బేల: సాధారణంగా రైతులు ఒక సీజన్‌లో ఒక పంట సాగు చేస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, తెగుళ్లతో పంట నష్టపోతే రైతు ఆర్థికంగా దెబ్బతింటాడు. సరైన ప్రణాళిక, అవగాహనతో రెండు లేదా మూడు పంటలను ఒకేసారి సాగు చేయవచ్చు. రెండు గానీ అంతకన్న ఎక్కువ పంటలను ఒక నిర్దిష్ట నిష్పత్తిలో సాగు చేసే వాటిని అంతర సాగు అంటారు. ఇందులో ఒకటి ప్రధాన పంట ఉండగా.. రెండోది అంతర పంట. ఈవానాకాలం సీజన్‌లో పత్తి, సోయా సాగులో అంతరపంటగా కందిని 4వేల ఎకరాల పైబడి రైతులు సాగు చేస్తున్నారు. ప్రధాన పంటతో పాటు అంతర పంటలుగా పప్పు దినుసులను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా లబ్ధిపొందుతారు. ఒక పంటను నష్టపోతే రెండో పంట నుంచి రాబడి సంపాదించి, నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చు. ఒకే సీజన్‌లో రెండు పంటల దిగుబడి పొందవచ్చు. పోషకాల పదార్థాల వినియోగ సామర్థ్యం పెంచవచ్చు. కలుపురాకుండా నివారించవచ్చు. సహజ వనరులైన నేల, నీరు, సూర్యరశ్మితో పంటల మధ్యనున్న ప్రదేశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. పంటల నాణ్యతను పెంచుకోవచ్చు. పుష్ప జాతి, గడ్డి జాతి ధాన్యపు మొక్కల పెంపకంతో భూసారాన్ని పెంచవచ్చు. సరైన పద్ధతిలో సరైన పంటలను ఎన్నుకుని అంతరపంటలు పండిస్తే, ప్రధాన పంటపై ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు. పప్పు ధాన్యాల పంటలు రాల్చిన ఆకులు కుళ్లి సేంద్రియ ఎరువుగా మారుతుంది. అంతేకాక అన్ని పప్పుధాన్యాల ఉత్పత్తికి దోహదపడి లభ్యత పెరిగి, కొరతను తగ్గిస్తాయి. దీంతో రైతులు పత్తి, సోయా పంటల్లో అంతర పంటగా కందిని సాగు చేస్తున్నారు.

వాతావరణ మార్పులతో..
వానకాలం సీజన్‌లో పంట దిగుబడులు తగ్గుతున్నాయి. గత ఆగస్టు నెలాఖరు నుంచి వర్షాలు మోహం చాటేశాయి. కాగా ప్రతి ఏటా సోయా పంట దిగుబడి ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి 10 క్వింటాళ్ల వరకు ఉండేది. కానీ ఈసారి సోయా దిగుబడి ఎకరాకు 3 నుంచి 5 క్వింటాళ్ల మాత్రమే వచ్చిందని రైతులు తెలి పారు. అలాగే పత్తి ఎకరాకు 10 నుంచి 12క్వింటాళ్ల వరకు వచ్చేది. కానీ ఈసారి 4 నుంచి 5 క్వింటాళ్ల మాత్రమే వచ్చిందని రైతులు వాపోతున్నారు. దిగుబడులు తగ్గిపోయి నష్టపోయిన రైతులకు అంతర పంటగా సాగు చేసిన కంది ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. గత 15 రోజుల నుంచి పూత నుంచి కాత దశలో ఉంది. ప్రస్తుతం వాతావరణం మేఘావృతం అయి ఉండడంతో చీడపీడల ప్రభావం పంట మీద పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

- ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్న


అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్న అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో కోటి రూపాయల నిధులు రావాలంటే ఆపసోపాలు పడాల్సి వచ్చేదని, బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఇక్కట్లను దూరం చేశామన్నారు. ఇందిరానగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వికలాంగుల కాలనీ, శివాజీ చౌక్, బ్రాహ్మణవాడ, కుమార్‌పేట్, పాత బస్టాండ్ కాలనీల్లో ప్రచారం చేశారు. బీజేపీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విలీన వార్డుల్లోనూ మౌలిక వసతులు కల్పించేలా కృషి చేశామన్నారు. డ్రెయినేజీ, రహదారులను నిర్మించామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, అలాల్ అజయ్, మిషు, శ్రీనివాస్, సలీం పాషా, ప్రమోద్, గందేవార్ శివకుమార్, బాదస్ గంగన్న, చిన్న పటేల్, సాగర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు
ఆదిలాబాద్‌టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి జోగు రామన్న అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంతో పాటు రూరల్ మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సంతోష్, యూనుస్ అక్బాని, రాము, అష్రఫ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత
కైలాస్‌నగర్: ప్రజా సంక్షేమానికే బీఆర్‌ఎస్ తొలి ప్రాధాన్యతనిస్తుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఫిల్టర్‌బెడ్ కాలనీలో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు, మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రజలకు వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకన్న, ప్రహ్లాద్, శివకుమార్, ప్రశాంత్, కొమ్ము కృష్ణ పాల్గొన్నారు.

గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటా

- బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్


అనిల్‌జాదవ్ రోడ్ షోకు భారీగా హాజరైన జనం

ఇచ్చోడ: ఎమ్మెల్యేగా గెలిస్తే బోథ్ ప్రజల రుణం తీర్చుకుంటానని బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో రోడ్ షో నిర్వహించారు. నియోజవకర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కేవలం అధికారంలోకి రావడం కోసమే ఉచిత హామీలు ఇస్తున్నారని విమర్శించారు. వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. అన్నివర్గాల ప్రజలు ఆదరించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, మెహరాజ్ అహ్మద్, గాడ్గే సుభాష్, పాండు, శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

బోథ్: బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపు ఖాయమైందని నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, కనుగుట్ట, సాకెర, చింతలబోరి, గొల్లాపూర్‌తో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కదం ప్రశాంత్, సుభాష్, అల్లకొండ ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్, ఈశ్వర్ కాంబ్లే, శ్యాం సుందర్, సంతోష్, రోహిదాస్, విష్ణు, వినోద్, సొనాల సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, ముత్యం, కరణ్ సింగ్, విజయ్ పాల్గొన్నారు.

తలమడుగు: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కజ్జర్ల మాజీ సర్పంచ్ వెల్మ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కజ్జర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. కార్యక్రమంలో స్వామి, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే ఆదివాసీలకు గుర్తింపు

- బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు


మాట్లాడుతున్న సోయం బాపూరావు


ప్రచారం చేస్తున్న నాయకులు

గుడిహత్నూర్: బీజేపీతోనే ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు అన్నారు. మండలంలోని జవహర్‌నగర్, కొద్దుగూడ, గోండ్‌హర్కాపూర్, బెల్లూరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారత రాష్ట్రపతి పదవిని ఒక ఆదివాసీ మహిళలకు అప్పగించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. గుస్సాడీ కళాకారుడు కనక రాజుకు పద్మశ్రీతో గౌరవించడం జరిగిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. భారీ మెజార్టీతో బీజేపీ గెలుస్తుందన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, రైల్వే బోర్డు సభ్యుడు జీవీ రమణ, ఆర్యన్ మహరాజ్, కేంద్రే లక్ష్మణ్, కరాడ్ బ్రహ్మానంద్, భూమా పటేల్, జాలీంషావ్, శివ, తొడసం లక్ష్మణ్, సంభు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం
నేరడిగొండ: సోమవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోయం బాపూరావును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సోసయ్య హీరాసింగ్, ప్రధాన కార్యదర్శి సోలంకి ప్రశాంత్, తొడసం శంకర్, బాక్రే లక్ష్మణ్, బాక్రే శేఖర్, ఇందుర్ గంగాధర్ పాల్గొన్నారు.

బోథ్: సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆశోక రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కౌఠ(బి) గ్రామంలో ప్రచారం చేశారు. బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బద్దం శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్


జన్నారం: ప్రచారం చేస్తున్న జాన్సన్ నాయక్


ఖానాపూర్: జాన్సన్‌నాయక్ పూజలు

జన్నారం: ఈఎన్నికల్లో ఆశీర్వదిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. మండలంలోని చింతగూడ, తపాలాపూర్, మహ్మదబాద్, రోటిగూడ, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్ల డబ్బులు విడతల వారీగా రూ. 5 వేల వరకు పెంచుతామన్నారు. సిలిండర్‌ను రూ.400కు తగ్గిస్తామని, రైతుబంధు రూ.16 వేల వరకు పెంచనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, బుచ్చన్న, శంకర్, లక్ష్మన్, జాడి గంగాధర్, రవి పాల్గొన్నారు.

ఖానాపూర్: కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు తర్లపాడ్ గ్రామంలోని ఓంకారేశ్వర ఆలయాల్లో ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ ప్రత్యేక పూజలు చేశారు.వారి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యేగా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఈవీఎంలపై ఓటు వేసే విధానంపనై అవగాహన కల్పించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

తాంసి/తలమడుగు: తాంసి, భీంపూర్, తలమడుగు మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఉదయమే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. తులసి చెట్టుకు మొక్కుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.





‘ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపించాలి’


ప్రజలకు అభివాదం చేస్తున్న సంజీవ్‌రెడి

ఆదిలాబాద్‌టౌన్: స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవ్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని వినాయక్‌చౌక్, అశోక్ రోడ్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్‌తో పాటు పలు కూడళ్ల గుండా సాగింది. కార్యక్రమంలో సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, అంబకంటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు చావుడప్పు కొట్టాలి

- ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్


డప్పు కొడుతున్న పాయల్ శంకర్


రోడ్ షోకు భారీగా హాజరైన జనం

కైలాస్‌నగర్: ఈఎన్నికల్లో మాదిగలను మోసగించిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు చావుడప్పు కొట్టాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మార్పీఎస్, బీజేపీ శ్రేణులు సంయుక్తంగా జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. రాంలీలా మైదానం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌక్‌వరకు సాగింది. విగ్రహానికి మహారాష్ట్ర ఎమ్మెల్సీ ప్రవీణ్ ధన్‌కర్‌తో కలిసి నివాళులర్పించారు. మూడుసార్లు ఎన్నికల్లో ఓడినప్పటికీ ప్రజల మధ్యనే ఉన్నానని, కుటుంబ సభ్యుడిగా ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే జోగు రామన్న నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. పట్టణ అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం వంద కోట్లు కేటాయిస్తే వాటికి లెక్కల్లేవన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్, కడ్తారపు ప్రవీణ్, అరిగెల అశోక్, అశోక్ ముస్తాపురే, ఎన్రాల నగేశ్, లోక ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ తరఫున ఆయన కూతురు శరణ్య, అల్లుడు సిద్ధార్థ్ సోమవారం ప్రచారం నిర్వహించారు. బీజేపీ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

క్లుప్తంగా

‘బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం’

ఇంద్రవెల్లి: బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతిఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, ఆరెల్లి రాజలింగు, కేంద్రే బాలు, మస్కే రాజువర్ధన్, మరప రాజు, రాథోడ్ భీంరావ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పిప్పల్‌ధరి మండల మహిళ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగ్‌రాడే నిర్మల, ఉపాధ్యక్షుడిగా సుమలత, ప్రధాన కార్యదర్శిగా సెండె రామ, కోశాధికారిగా సర్పె ఛాయా, కార్యవర్గ సభ్యులుగా రేణుకా, లక్ష్మి, గంగుబాయి, దేవుబాయి, బొరెకర్ లక్ష్మిని ఎన్నుకున్నారు. పిప్పల్‌ధరి ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

శుద్ధ జలంతో వ్యాధులు దూరం

నేరడిగొండ: శుద్ధ జలంతో వ్యాధులు దూరమవుతాయని బాల వికాస స్వచ్ఛంద సంస్థ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కుప్టి గ్రామంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభించారు. కలుషిత నీటిని తాగడంతోనే చాలా మంది వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ శుద్ధజలం తాగి ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ బాల మోహన్ రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసన్ రెడ్డి, నరేందర్, సర్పంచ్ రాజు యాదవ్, సవిత, నరేష్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: ఈనెల 29న మడావి తుకారం ఐఏఎస్ 25వ వర్ధంతి సభ నిర్వహించడం జరుగుతుందని మడావి తుకారం యూత్ అధ్యక్షుడు ఆత్రం మారుతి తెలిపారు. సోమవారం ప్రెస్‌భవన్‌లో సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఉదయం 10గంటలకు ఉట్నూర్ ఎక్స్‌రోడ్డులోని తుకారం విగ్రహం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ సంఘాలు, రాయిసెంటర్ సార్‌మేడిలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి అర్క గంగారాం, మెస్రం రాజు, అర్క ఉమేశ్, భగవంతరావు, భీంరావు, తెలంగ్‌రావు, జనార్దన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి గజేందర్


ప్రచారం చేస్తున్న గజేందర్

నేరడిగొండ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బోథ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆడె గజేందర్ అన్నారు. సోమవారం తేజాపూర్, వడూర్, లఖంపూర్, నేరడిగొండ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ఈఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. నాయకులు అల్లూరి ప్రవుల్‌చందర్ రెడ్డి, ఆడె వసంత్‌రావు, రాంపెద్దబాపు, బుక రాములు, పాల శంకర్, నాయిడి రవి, బొలిశెట్టి రాములు, కూన రాములు, సింగం పరమేశ్ పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఆడె గజేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రజియా బేగం, షేక్ మహ్మద్, సల్ల రవి, జ్యోతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


ప్రచారం చేస్తున్న సాయిమౌన రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది సాయి మౌన రెడ్డి కోరారు. సోమవారం మావల మండలంలోని వాఘాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, అల్లూరి చంద్రశేఖర్, సంపేర్ల అడేల్లు, కుదురుపాక సురేశ్, గోస్కుల రాజేందర్, ఆత్రం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ అవతరణ దినోత్సవం


వేడుకలు జరుపుకొంటున్న వలంటీర్లు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ అవతరణ దినోత్సవ వేడుకలను కళాశాల ఎన్‌సీసీ అధికారి పుట్ట లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్‌సీసీ ద్వారా మంచి పౌరుడిగా లక్షణాలు, క్రమశిక్షణ, ఐక్యత నాయకత్వ లక్షణాలు, మంచి విలువలతో జీవించే జీవన విధానం, దేశానికి జాతికి సేవ చేసే అవకాశం ఎన్‌సీసీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస స్వామి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ డేను ఘనంగా నిర్వహరించారు. ప్రిన్సిపాల్ బానోత్ హరిత సిబ్బందితో కలిసి అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగామణి, ఏఎస్‌వో పీఐ నాగ శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనేతరుల సమస్యల పరిష్కారానికి కృషి


ప్రమాణ పత్రాన్ని అందజేస్తునన వెడ్మ భొజ్జుపటేల్

ఇంద్రవెల్లి: ఖానాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిపిస్తే గిరిజనేతరుల సమస్యలు పరిష్కరిస్తానని వెడ్మ భొజ్జుపటేల్ అన్నారు. సోమవారం మండలంలోని జాలంతండా, ఇంద్రవెల్లి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కేస్లాపూర్ నాగోబా ఆలయానికి సందర్శించి నాగోబా సాక్షిగా ప్రమాణం చేసి గెలిచిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.